జాడ లేని వర్షం.. పంటలు ప్రశ్నార్థకం

- సాగు చేసిన పంటలు దక్కించుకునేందుకు రైతుల కష్టాలు
- పలు గ్రామాల్లో స్ప్రింక్లర్లతో పంటకు నీరు అందిస్తున్న వైనం


వడ్లం గ్రామంలో తుంపర్ల సేద్యం ద్వారా పొలాన్ని తడుపుతున్న రైతు

పెద్దకొడప్‌గల్/మద్నూర్: వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా చినుక జాడ కన్పించడం లేదు. పెద్దకొడప్‌గల్ మండలంలో ఆరతడి పంటలైన పత్తి, సోయ, మినుము, పెసర, మొక్క జొన్న, కంది తదితర పంటలు ఎక్కువగా సాగు చేస్తారు. విత్తనాలు నాటేందుకు సమయం మించి పోతోందని ఇటీవల కురిసిన తేలిక పాటి వర్షపు జల్లులకే కొందరు రైతులు పత్తి విత్తనాలు నాటారు. పత్తి విత్తనాలు వేసి పది రోజులు గడుస్తున్నా వరుణుడు కరుణించడం లేదు. దీంతో విత్తనాలు మొలకెత్తే పరిస్థితి లేకపోవడంతో బోరు బావులున్న రైతులు బిందు తుంపర్ల సేద్యం ద్వారా పంటకు నీళ్లు అందిస్తున్నారు. పెద్దకొడప్‌గల్ మండలంలో వర్షాధార పంటలు 14,620 ఎకరాలు, ఆరతడి పంటలు 11,260 ఎకరాల్లో వేస్తారు. ఇందులో పత్తి పంట 3,500 ఎకరాలు, సోయ 2,800, మొక్క జొన్న 2,500, కంది 1,200, మినుము, పెసర కలిపి 600 ఎకరాల్లో సాగు చేస్తారు. మద్నూర్ మండలంలో ఇప్పటికే చిన్నపాటి వర్షానికి వేసిన విత్తనాలు మొలకెత్తడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్నూర్ మండలంలోని చాలా గ్రామాల్లో రైతులు సోయా, పత్తి, కంది, పెసర, మినుము వేయడంతో మొలక దశలో ఉన్నాయి. ఎండ తీవ్రతకు ఎండిపోతున్నాయి.

మొలక దశలో ఉంది



పది రోజులు కిందట విత్తనాలు వేశా. మొలక దశలో ఉంది. ఇప్పుడు వర్షం రాకపోతే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. ఇలాగైతే తీవ్ర నష్ట సంభవిస్తుంది.

–దత్తు, రైతు, మద్నూర్

వర్షం కోసం ఎదురుచూపు



సోయ వేసేందుకు రెండు ఎకరాలు దుక్కి దున్ని వర్షం కోసం ఎదురు చూస్తున్నా. నెల రోజులైనా వర్షం జాడ లేదు. ఈసారి పంటలు సాగు చేస్తామో లేదో అర్థం కావడం లేదు. –సాయిలు, పెద్దకొడప్‌గల్

8 ఎకరాల్లో పంటలు వేశా



ఎనిమిది ఎకరాల్లో సోయా, పెసర, కంది వేశాను. చినుకులు రాకపోవడంతో పంట ఏమౌతుందోనని బెంగపట్టుకుంది. వరుణ దేవుడు కరుణించాలి.

–హన్మండ్లు, రైతు, మద్నూర్

కౌలు పొలంలో పత్తి వేశాను



బేగంపూర్‌లో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశాను. వర్షం లేక స్ప్రింక్లర్ల సహాయంతో నీళ్లు అందిస్తున్నా. వర్షాలు రాకపోతే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. – మోతీలాల్, పెద్ద దేవిసింగ్ తండా

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


సంతలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నాగిరెడ్డిపేట: సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి ఏఎస్సై లచ్చిరాం నాయక్, కానిస్టేబుళ్లు చంద్రయ్య, దేవయ్య సోమవారం వారాంతపు సంతలో ప్రజలకు అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తులు బ్యాంకు ఖాతా వివరాలు అడిగితే చెప్పొద్దని సూచించారు.

మద్యం సేవించి వాహనం నడిపితే కేసు

గాంధారి: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఐదుగురు, మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల అటవీ ప్రాంతంలోని రాజ రాజేశ్వర ఆలయానికి వెళ్లే దారిలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సోమవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సుతారి సాయిలు, పీఆర్ ఏఈ కృష్ణ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



కామారెడ్డి టౌన్: జిల్లాలో అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇంటి నిర్మాణం కోసం కేంద్ర రూ. 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు వెంకట్ గౌడ్, చంద్రశేఖర్, మోతిరాం, సాయిలు, ప్రకాష్, మధు, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం


రాంపల్లి తండాలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

లింగంపేట: మండలంలోని రాంపల్లి తండాలో సోమవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్ డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. తండాకు చెందిన ఐదుగురికి ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. కా ర్యక్రమంలో సర్పంచ్ పరుశురాం, సేవ్యా, సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బాన్సువాడ: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు సోమవారం తహసీల్దార్ ర్ గంగాధర్‌కు బీసీ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు నిఖిల్‌గౌడ్, రాఘవేంద్ర వినతిపత్రం అందజేశారు.

నిధులు మంజూరు

మాచారెడ్డి/దోమకొండ: మండలంలోని అక్కాపూర్‌లో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు, కురుమ సంఘానికి రూ.3 లక్షలు, దోమకొండ మండలంలో సంఘమేశ్వర్ గ్రామానికి చెందిన గౌడ సంఘం ప్రతినిధులకు రూ.5 లక్షల సీడీసీ నిధుల మంజూరు పత్రాలను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అందజేశారు.

బ్యాగులు పంపిణీ

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ ఉన్నత పాఠశాలలో యూత్ ఫర్ సేవా, సేవా భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ వెంకట్‌రావు, కౌన్సిలర్లు కాసర్ల శ్రీనివాస్, పడిగె సుగుణ తదితరులు పాల్గొన్నారు.



సెంట్రల్ లాకింగ్ ఏర్పాటు చేసుకోవాలి

భిక్కనూరు: వ్యాపార వాణిజ్య సంస్థలు, కిరాణ దుకాణాలకు తప్పని సరిగా సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై ఆనంద్‌గౌడ్ సోమవారం నోటీసులు జారీ చేశారు.

పంచాయతీ భవన పనులు ప్రారంభం

లింగంపేట: మండలంలోని ముంబోజిపేట, బాయంపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులను ఆయా గ్రామాల సర్పంచులు స్వప్న, కండ్లపల్లి బాలయ్య, ఏఈ రాకేష్, కార్యదర్శి లావణ్య ప్రారంభించారు.

టీచర్లకు బయో మెట్రిక్ హాజరు తప్పనిసరి


మాట్లాడుతున్న ఎంఈవో దేవిసింగ్

పిట్లం: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు రోజూ తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని ఎంఈవో దేవిసింగ్ పేర్కొన్నారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అన్నారు. బడి బాట వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

నిజాంసాగర్: ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం విద్యార్థులకు అందజేయాలని ఎంఈవో దేవిసింగ్ సూచించారు. విద్యావనరుల కేంద్రంలో ఆయన ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి అమర్‌సింగ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వారి హామీలను నమ్మొద్దు


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

పిట్లం: రాష్ట్రంలో బీజేపీ నేతలు చేస్తున్న మత రాజకీయాలు, కాంగ్రెస్ నాయకుల తప్పుడు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని బీఆర్‌ఎస్ నాయకుడు అన్నారం వెంకట్‌రాంరెడ్డి పేర్కొన్నారు. ఆయన స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండటంతో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అమలు చేయని హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వాసరి రమేష్, రహ్మాతుల్లా, విజయ్, డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, జగదీష్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

అధ్యాపకులకు సన్మానం


దోమకొండలో అధ్యాపకులను సన్మానించిన ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి

దోమకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా విధులు నిర్వహించి ప్రస్తుతం క్రమబద్ధీకణ పొందిన అధ్యాపకులు వసంత్‌కుమార్, బానుప్రకాష్, శ్రీనివాస్, రజిత, చిన్న గంగాధర్, రోహిణి, రాజు, శేషారావ్‌లను సోమవారం సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సంతోష్‌రెడ్డి తదితరులు శాలువాలతో సత్కరించారు.


విశ్రాంత అధ్యాపకులకు కామారెడ్డిలో..

విశ్రాంత అధ్యాపకులకు..

కామారెడ్డి అర్బన్: జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో విశ్రాంత అధ్యాపకులు, ఉపాధ్యాయులను సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షుడు పి.రాజేశ్వర్, కార్యదర్శి ఎం.రాజన్న, ప్రతినిధులు జైహింద్ గౌడ్, అంజయ్య గుప్తా, పురుషోత్తం, రాంమోహన్, ఆకుల నారాయణ, కే.రామచంద్రం, సాయాగౌడ్, అమేటి జగదీశ్వర్, రాజేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


రాజంపేటలో కార్యకర్తలతో మాట్లాడుతున్న కేరళ బీజేపీ నాయకురాలు, విస్తారక్ సుమతి

రాజంపేట/ఎల్లారెడ్డి/నాగిరెడ్డిపేట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేరళ రాష్ట్రానికి చెందిన బీజేపీ నాయకురాలు చెందిన విస్తారక్ సుమతి తెలిపారు. సోమవారం మండల అధ్యక్షుడు గంగారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలన సందర్భంగా ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేటలో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీని పటిష్టం చేయాలని సూచించారు.


ఎల్లారెడ్డిలో బైక్ ర్యాలీ..


నాగిరెడ్డిపేటలో..

కార్మికులకు వైద్య పరీక్షలు

భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు జిల్లా కార్మికశాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్మికశాఖ అధికారి ప్రవీణ్, డాక్టర్ నవ్య, అధికారులు మతియొద్దిన్, బీమ్‌రావ్, మాశన్‌జీ, యునికేశ్వర్, కవిత పాల్గొన్నారు.

టీసీ ఇవ్వలేదని ఫిర్యాదు

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమన్యం తన కుమారుడికి టీసీ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రామారెడ్డి మండలం రంగంపేట గ్రామానికి చెందిన సురేందర్ సింగ్ సోమవారం ఇంటర్ బోర్డు కార్యదర్శి, జిల్లా నోడల్ అధికారికి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశాడు.

క్లుప్తంగా

స్వాగత తోరణం పరిశీలన



కామారెడ్డి రూరల్: మండలంలోని నర్సన్నపల్లి బైపాస్ రోడ్డు వద్ద 44వ జాతీయ రహదారిపై నిర్మించిన స్వాగత తోరణాన్ని సోమవారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పరిశీలించారు. అనంతరం జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జెడ్పీటీసీలు మిన్కూరి రాంరెడ్డి, తిర్మల్ గౌడ్, గైని శ్రీనివాస్‌గౌడ్, కుంబాల రవియాదవ్ తదితరులు ఉన్నారు.

బైక్ మెకానిక్‌ల ర్యాలీ



లింగంపేట: బైక్ మెకానిక్‌ల దినోత్సవం సందర్భంగా సోమవారం లింగంపేటలో మెకానిక్‌లు ప్రధాన వీధుల్లో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ చౌరస్తాలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు.

బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సీఐ


మధుసూదన్‌రావ్

దోమకొండ: ఎక్సైజ్ సీఐగా మధుసూదన్ రావ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. నిజామాబాద్ ఎక్సైజ్ సీఐగా పని చేస్తున్న ఆయన బదిలీపై దోమకొండకు వచ్చారు. ఇక్కడ ఇంచార్జి సీఐగా ఉన్న పోతారెడ్డి ఎంచ చెక్‌పోస్టు సీఐగా బదిలీ అయ్యారు.

మదన్‌హిప్పర్గాకు ఆర్టీసీ బస్సు



మద్నూర్: డోంగ్లీ మండలంలోని మదన్‌హిప్పర్గాకు సోమవారం ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ రాజుపటేల్ మాట్లాడుతు బాన్సువాడ నుంచి మదన్‌హిప్పర్గాకు నిత్యం రెండు సర్వీసులు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే హన్మంత్‌సింధే, ఆర్టీసీ అధికారులు తదితరులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

వర్షం కోసం యజ్ఞం

బిచ్కుంద: వర్షం లేక వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదని బిచ్కుందలో వర్షం కోసం రైతులు శివాలయంలో జలాభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో యజ్ఞం చేసి మొక్కులు తీర్చుకున్నారు.

అధికారంలోకి వస్తాం

బీబీపేట: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వస్తామని ఆ పార్టీ బీబీపేట మండల అధ్యక్షుడు సుతారి రమేష్ అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేయూత పథకం ద్వారా రూ. 4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు భూమాగౌడ్, సత్తయ్య, బాలయ్య, సలీం రమేష్, మహేష్, స్వామి పాల్గొన్నారు.

డ్రైయినేజీ నిర్మించాలి

బాన్సువాడ: మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ వద్ద నిర్మించిన తరహాలోనే సాయి కృపా నగర్ కాలనీలో డ్రైయినేజీ నిర్మించాలని అక్కడి నుంచే స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ఫోన్ ద్వారా వివరించారు. మణికొండకు వెళ్లిన వారిలో కాలనీ వాసులు కుషాల్, రాజాగౌడ్, కిరణ్, గౌడ శ్రీనివాస్, పీఆర్ ఏఈ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి

నిజాంసాగర్: పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు సురేశ్‌గొండ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కార్మికులతో కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉంచారు.

70వ రోజుకు చేరిన నిరసన దీక్షలు

భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే వ్యర్థాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ కాచాపూర్‌లో చేపట్టిన నిరసన దీక్షలు సోమవారం నాటికి 70వ రోజుకు చేరుకున్నాయి.

ఆధ్యాత్మికం

■ గురు పౌర్ణమి వేడుకల్లో స్పీకర్



నస్రుల్లాబాద్/బాన్సువాడ: నెమ్లి గ్రామంలోని శిరిడీ సాయి ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సాయినాథుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పోతా రెడ్డి, సంజీవులు పాల్గొన్నారు. అనంతరం బాన్సువాడ సాయిబాబా ఆలయంలో స్పీకర్ పోచారం పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గురువులు చెప్పిన బాటలో నడిస్తే మనుగడ ఉంటుందని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు సంగమేశ్వర్, ఉప్పరి లింగం, వెంకన్న, సాయిబాబా, పిట్ల శ్రీధర్, పాత బాలకృష్ణ పాల్గొన్నారు.

■ సామూహిక వ్రతాలు

మద్నూర్: మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. బాబా విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో..

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీశారదామాత ఆలయంలో శ్రీనవదుర్గ వ్రతం నిర్వహించారు. శ్రీకాశీ విశ్వనాథేశ్వర స్వామి ఆలయంలో ముత్యంపేట గౌరీ శంకర శర్మ దంపతులను సన్మానించారు. రామేశ్వరపల్లి శ్రీదత్తాశ్రమంలో పాదుకాపూజ, సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు.

ఉగ్రవాయిలో..

కామారెడ్డి రూరల్: మండలంలోని ఉగ్రవాయి సాయి మందిరంలో 108 రకాల పూలతో పూలాభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు విజయ్‌కుమార్, శ్రీనివాస్, మల్లయ్య, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలోని సాయిబాబా ఆలయంలో పంచామృతాభిషేకం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. మాజీ మంత్రి నేరేళ్ల ఆంజనేయులు, నిర్వాహకులు ముత్యపు వీరేశలింగం, ఓర విఠల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బూర్గుల్‌లో..

నిజాంసాగర్: మండలంలోని బూర్గుల్ సాయిబాబ ఆలయంలో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.బూర్గుల్, మహమ్మద్‌నగర్, గున్కుల్, నర్వ, తున్కిపల్లి, కొమలంచ, అన్నా సాగర్, గాలీపూర్ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

■ భక్తులతో కిటకిటలాడిన సిద్ధరామేశ్వరాలయం

భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు శ్రీసిద్ధరామేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు వేకువజామునుంచే స్వామి వారిని దర్శించుకున్నారు. భువనేశ్వరీ దేవికి ఒడి బియ్యంను సమర్పించుకున్నారు. హన్‌మాన్ మాలధారులు అల్లాడి రమేశ్, కొండూరి శ్రీనివాస్, బోందుగుల రవీందర్, గజవాడ శ్రీనివాస్, గజవాడ సాయిలు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.

■ శాకంబరి అలంకరణలో అమ్మవారు



కామారెడ్డి టౌన్: కామారెడ్డి వీక్లీ మార్కెట్‌లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. అలాగే ఊరడమ్మ, పెద్దమ్మ, పోచమ్మ అమ్మవార్లను కూరగాయలతో భక్తులు అలంకరించారు. అమ్మవారికి భక్తులు ఒడి బియ్యం సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.

శబరిమాత ఆలయంలో..

తాడ్వాయి: మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో పాదుకా పూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా భక్తుల మధ్య ధ్వజారోహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమంలో గోపూజ, మహాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. శబరి మాత ప్రతిమ, దివ్య సమాధి, పాదుకలను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు.

బోగ్ బండార్..



నస్రుల్లాబాద్: గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో గురు పౌర్ణమి సందర్భంగా బోగ్ బండార్ నిర్వహించారు. ఎంపీపీ పాల్త్య విఠల్ మాట్లాడుతూ ఎస్టీల ఆరాధ్య గురువు రామారావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పెర్క శ్రీనివాస్, ప్రతాప్ సింగ్, మాజీద్ ఖాన్, మల్లేష్,రాము, సాయిలు పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరిస్తాం



నిజాంసాగర్: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయంలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎంఈవో దేవిసింగ్, నోడల్ అధికారి అమర్‌సింగ్ తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారు పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి సమస్యలను గుర్తించారు. వారి వెంట వైస్ ఎంపీపీ మనోహర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్, ఎంపీడీవో నాగేశ్వర్ ఉన్నారు.

క్లుప్తంగా

స్వాగత తోరణం పరిశీలన



కామారెడ్డి రూరల్: మండలంలోని నర్సన్నపల్లి బైపాస్ రోడ్డు వద్ద 44వ జాతీయ రహదారిపై నిర్మించిన స్వాగత తోరణాన్ని సోమవారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పరిశీలించారు. అనంతరం జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జెడ్పీటీసీలు మిన్కూరి రాంరెడ్డి, తిర్మల్ గౌడ్, గైని శ్రీనివాస్‌గౌడ్, కుంబాల రవియాదవ్ తదితరులు ఉన్నారు.

బైక్ మెకానిక్‌ల ర్యాలీ



లింగంపేట: బైక్ మెకానిక్‌ల దినోత్సవం సందర్భంగా సోమవారం లింగంపేటలో మెకానిక్‌లు ప్రధాన వీధుల్లో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ చౌరస్తాలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు.

బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సీఐ



మధుసూదన్‌రావ్

దోమకొండ: ఎక్సైజ్ సీఐగా మధుసూదన్ రావ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. నిజామాబాద్ ఎక్సైజ్ సీఐగా పని చేస్తున్న ఆయన బదిలీపై దోమకొండకు వచ్చారు. ఇక్కడ ఇంచార్జి సీఐగా ఉన్న పోతారెడ్డి ఎంచ చెక్‌పోస్టు సీఐగా బదిలీ అయ్యారు.

మదన్‌హిప్పర్గాకు ఆర్టీసీ బస్సు



మద్నూర్: డోంగ్లీ మండలంలోని మదన్‌హిప్పర్గాకు సోమవారం ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ రాజుపటేల్ మాట్లాడుతు బాన్సువాడ నుంచి మదన్‌హిప్పర్గాకు నిత్యం రెండు సర్వీసులు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే హన్మంత్‌సింధే, ఆర్టీసీ అధికారులు తదితరులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

వర్షం కోసం యజ్ఞం

బిచ్కుంద: వర్షం లేక వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదని బిచ్కుందలో వర్షం కోసం రైతులు శివాలయంలో జలాభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో యజ్ఞం చేసి మొక్కులు తీర్చుకున్నారు.

అధికారంలోకి వస్తాం

బీబీపేట: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వస్తామని ఆ పార్టీ బీబీపేట మండల అధ్యక్షుడు సుతారి రమేష్ అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేయూత పథకం ద్వారా రూ. 4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు భూమాగౌడ్, సత్తయ్య, బాలయ్య, సలీం రమేష్, మహేష్, స్వామి పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మించాలి

బాన్సువాడ: మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ వద్ద నిర్మించిన తరహాలోనే సాయి కృపా నగర్ కాలనీలో డ్రెయినేజీ నిర్మించాలని అక్కడి నుంచే స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ఫోన్ ద్వారా వివరించారు. మణికొండకు వెళ్లిన వారిలో కాలనీ వాసులు కుషాల్, రాజాగౌడ్, కిరణ్, గౌడ శ్రీనివాస్, పీఆర్ ఏఈ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి

నిజాంసాగర్: పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేశ్‌గొండ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కార్మికులతో కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉంచారు.

70వ రోజుకు చేరిన నిరసన దీక్షలు

భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే వ్యర్థాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ కాచాపూర్‌లో చేపట్టిన నిరసన దీక్షలు సోమవారం నాటికి 70వ రోజుకు చేరుకున్నాయి.

జాడ లేని వర్షం.. పంటలు ప్రశ్నార్థకం

- సాగు చేసిన పంటలు దక్కించుకునేందుకు రైతుల కష్టాలు
- పలు గ్రామాల్లో స్ప్రింక్లర్లతో పంటకు నీరు అందిస్తున్న వైనం



వడ్లం గ్రామంలో తుంపర్ల సేద్యం ద్వారా పొలాన్ని తడుపుతున్న రైతు

పెద్దకొడప్‌గల్/మద్నూర్: వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా చినుక జాడ కన్పించడం లేదు. పెద్దకొడప్‌గల్ మండలంలో ఆరతడి పంటలైన పత్తి, సోయ, మినుము, పెసర, మొక్క జొన్న, కంది తదితర పంటలు ఎక్కువగా సాగు చేస్తారు. విత్తనాలు నాటేందుకు సమయం మించి పోతోందని ఇటీవల కురిసిన తేలిక పాటి వర్షపు జల్లులకే కొందరు రైతులు పత్తి విత్తనాలు నాటారు. పత్తి విత్తనాలు వేసి పది రోజులు గడుస్తున్నా వరుణుడు కరుణించడం లేదు. దీంతో విత్తనాలు మొలకెత్తే పరిస్థితి లేకపోవడంతో బోరు బావులున్న రైతులు బిందు తుంపర్ల సేద్యం ద్వారా పంటకు నీళ్లు అందిస్తున్నారు. పెద్దకొడప్‌గల్ మండలంలో వర్షాధార పంటలు 14,620 ఎకరాలు, ఆరతడి పంటలు 11,260 ఎకరాల్లో వేస్తారు. ఇందులో పత్తి పంట 3,500 ఎకరాలు, సోయ 2,800, మొక్క జొన్న 2,500, కంది 1,200, మినుము, పెసర కలిపి 600 ఎకరాల్లో సాగు చేస్తారు. మద్నూర్ మండలంలో ఇప్పటికే చిన్నపాటి వర్షానికి వేసిన విత్తనాలు మొలకెత్తడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్నూర్ మండలంలోని చాలా గ్రామాల్లో రైతులు సోయా, పత్తి, కంది, పెసర, మినుము వేయడంతో మొలక దశలో ఉన్నాయి. ఎండ తీవ్రతకు ఎండిపోతున్నాయి.

మొలక దశలో ఉంది



పది రోజులు కిందట విత్తనాలు వేశా. మొలక దశలో ఉంది. ఇప్పుడు వర్షం రాకపోతే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. ఇలాగైతే తీవ్ర నష్ట సంభవిస్తుంది.

–దత్తు, రైతు, మద్నూర్

వర్షం కోసం ఎదురుచూపు



సోయ వేసేందుకు రెండు ఎకరాలు దుక్కి దున్ని వర్షం కోసం ఎదురు చూస్తున్నా. నెల రోజులైనా వర్షం జాడ లేదు. ఈసారి పంటలు సాగు చేస్తామో లేదో అర్థం కావడం లేదు. –సాయిలు, పెద్దకొడప్‌గల్

8 ఎకరాల్లో పంటలు వేశా



ఎనిమిది ఎకరాల్లో సోయా, పెసర, కంది వేశాను. చినుకులు రాకపోవడంతో పంట ఏమౌతుందోనని బెంగపట్టుకుంది. వరుణ దేవుడు కరుణించాలి.

–హన్మండ్లు, రైతు, మద్నూర్

కౌలు పొలంలో పత్తి వేశాను



బేగంపూర్‌లో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశాను. వర్షం లేక స్ప్రింక్లర్ల సహాయంతో నీళ్లు అందిస్తున్నా. వర్షాలు రాకపోతే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. – మోతీలాల్, పెద్ద దేవిసింగ్ తండా

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



సంతలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నాగిరెడ్డిపేట: సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి ఏఎస్సై లచ్చిరాం నాయక్, కానిస్టేబుళ్లు చంద్రయ్య, దేవయ్య సోమవారం వారాంతపు సంతలో ప్రజలకు అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తులు బ్యాంకు ఖాతా వివరాలు అడిగితే చెప్పొద్దని సూచించారు.

మద్యం సేవించి వాహనం నడిపితే కేసు

గాంధారి: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఐదుగురు, మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల అటవీ ప్రాంతంలోని రాజ రాజేశ్వర ఆలయానికి వెళ్లే దారిలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సోమవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుతారి సాయిలు, పీఆర్ ఏఈ కృష్ణ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



కామారెడ్డి టౌన్: జిల్లాలో అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇంటి నిర్మాణం కోసం కేంద్ర రూ. 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు వెంకట్ గౌడ్, చంద్రశేఖర్, మోతిరాం, సాయిలు, ప్రకాష్, మధు, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం



రాంపల్లి తండాలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నేతలు

లింగంపేట: మండలంలోని రాంపల్లి తండాలో సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్ డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. తండాకు చెందిన ఐదుగురికి ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పరుశురాం, సేవ్యా, సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బాన్సువాడ: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు సోమవారం తహసీల్దార్ ర్ గంగాధర్‌కు బీసీ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు నిఖిల్‌గౌడ్, రాఘవేంద్ర వినతిపత్రం అందజేశారు.

నిధులు మంజూరు

మాచారెడ్డి/దోమకొండ: మండలంలోని అక్కాపూర్‌లో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు, కురుమ సంఘానికి రూ.3 లక్షలు, దోమకొండ మండలంలో సంఘమేశ్వర్ గ్రామానికి చెందిన గౌడ సంఘం ప్రతినిధులకు రూ.5 లక్షల సీడీసీ నిధుల మంజూరు పత్రాలను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అందజేశారు.

బ్యాగులు పంపిణీ

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ ఉన్నత పాఠశాలలో యూత్ ఫర్ సేవా, సేవా భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ వెంకట్‌రావు, కౌన్సిలర్లు కాసర్ల శ్రీనివాస్, పడిగె సుగుణ తదితరులు పాల్గొన్నారు.



సెంట్రల్ లాకింగ్ ఏర్పాటు చేసుకోవాలి

భిక్కనూరు: వ్యాపార వాణిజ్య సంస్థలు, కిరాణ దుకాణాలకు తప్పని సరిగా సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై ఆనంద్‌గౌడ్ సోమవారం నోటీసులు జారీ చేశారు.

పంచాయతీ భవన పనులు ప్రారంభం

లింగంపేట: మండలంలోని ముంబోజిపేట, బాయంపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులను ఆయా గ్రామాల సర్పంచులు స్వప్న, కంఢ్లపల్లి బాలయ్య, ఏఈ రాకేష్, కార్యదర్శి లావణ్య ప్రారంభించారు.

టీచర్లకు బయో మెట్రిక్ హాజరు తప్పనిసరి



మాట్లాడుతున్న ఎంఈవో దేవిసింగ్

పిట్లం: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు రోజూ తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని ఎంఈవో దేవిసింగ్ పేర్కొన్నారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అన్నారు. బడి బాట వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

నిజాంసాగర్: ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం విద్యార్థులకు అందజేయాలని ఎంఈవో దేవిసింగ్ సూచించారు. విద్యావనరుల కేంద్రంలో ఆయన ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి అమర్‌సింగ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వారి హామీలను నమ్మొద్దు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పిట్లం: రాష్ట్రంలో బీజేపీ నేతలు చేస్తున్న మత రాజకీయాలు, కాంగ్రెస్ నాయకుల తప్పుడు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని బీఆర్ఎస్ నాయకుడు అన్నారం వెంకట్‌రాంరెడ్డి పేర్కొన్నారు. ఆయన స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండటంతో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అమలు చేయని హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వాసరి రమేష్, రహ్మతుల్లా, విజయ్, డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, జగదీష్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

అధ్యాపకులకు సన్మానం



దోమకొండలో అధ్యాపకులను సన్మానించిన ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి

దోమకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా విధులు నిర్వహించి ప్రస్తుతం క్రమబద్ధీకణ పొందిన అధ్యాపకులు వసంత్‌కుమార్, బానుప్రకాష్, శ్రీనివాస్, రజిత, చిన్న గంగాధర్, రోహిణి, రాజు, శేషారావ్‌లను సోమవారం సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సంతోష్‌రెడ్డి తదితరులు శాలువాలతో సత్కరించారు.



విశ్రాంత అధ్యాపకులకు కామారెడ్డిలో..

విశ్రాంత అధ్యాపకులకు..

కామారెడ్డి అర్బన్: జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో విశ్రాంత అధ్యాపకులు, ఉపాధ్యాయులను సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షుడు పి.రాజేశ్వర్, కార్యదర్శి ఎం.రాజన్న, ప్రతినిధులు జైహింద్ గౌడ్, అంజయ్య గుప్తా, పురుషోత్తం, రాం మోహన్, ఆకుల నారాయణ, కే.రామచంద్రం, సాయాగౌడ్, అమేటి జగదీశ్వర్, రాజేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



రాజంపేటలో కార్యకర్తలతో మాట్లాడుతున్న కేరళ బీజేపీ నాయకురాలు, విస్తారక్ సుమతి

రాజంపేట/ఎల్లారెడ్డి/నాగిరెడ్డిపేట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేరళ రాష్ట్రానికి చెందిన బీజేపీ నాయకురాలు చెందిన విస్తారక్ సుమతి తెలిపారు. సోమవారం మండల అధ్యక్షుడు గంగారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలన సందర్భంగా ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేటలో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీని పటిష్టం చేయాలని సూచించారు.



ఎల్లారెడ్డిలో బైక్ ర్యాలీ..



నాగిరెడ్డిపేటలో..

కార్మికులకు వైద్య పరీక్షలు

భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు జిల్లా కార్మికశాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్మికశాఖ అధికారి ప్రవీణ్, డాక్టర్ నవ్య, అధికారులు మతియోద్దిన్, బీమ్‌రావ్, మాశన్‌జీ, యునికేశ్వర్, కవిత పాల్గొన్నారు.

టీసీ ఇవ్వలేదని ఫిర్యాదు

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమన్యం తన కుమారుడికి టీసీ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రామారెడ్డి మండలం రంగంపేట గ్రామానికి చెందిన సురేందర్ సింగ్ సోమవారం ఇంటర్ బోర్డు కార్యదర్శి, జిల్లా నోడల్ అధికారికి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశాడు.

ఆధ్యాత్మికం

■ గురు పౌర్ణమి వేడుకల్లో స్పీకర్



నస్రుల్లాబాద్/బాన్సువాడ: నెమ్లి గ్రామంలోని శిరిడీ సాయి ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సాయినాథుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పోతా రెడ్డి, సంజీవులు పాల్గొన్నారు. అనంతరం బాన్సువాడ సాయిబాబా ఆలయంలో స్పీకర్ పోచారం పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గురువులు చెప్పిన బాటలో నడిస్తే మనుగడ ఉంటుందని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు సంగమేశ్వర్, ఉప్పరి లింగం, వెంకన్న, సాయిబాబా, పిట్ల శ్రీధర్, పాత బాలకృష్ణ పాల్గొన్నారు.

■ సామూహిక వ్రతాలు

మద్నూర్: మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. బాబా విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో..

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీశారదామాత ఆలయంలో శ్రీనవదుర్గ వ్రతం నిర్వహించారు. శ్రీకాశీ విశ్వనాథేశ్వర స్వామి ఆలయంలో ముత్యంపేట గౌరీ శంకర శర్మ దంపతులను సన్మానించారు. రామేశ్వరపల్లి శ్రీదత్తాశ్రమంలో పాదుకాపూజ, సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు.

ఉగ్రవాయిలో..

కామారెడ్డి రూరల్: మండలంలోని ఉగ్రవాయి సాయి మందిరంలో 108 రకాల పూలతో పూలాభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు విజయ్‌కుమార్, శ్రీనివాస్, మల్లయ్య, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలోని సాయిబాబా ఆలయంలో పంచామృతాభిషేకం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. మాజీ మంత్రి నేరేళ్ల ఆంజనేయులు, నిర్వాహకులు ముత్యపు వీరేశలింగం, ఓర విఠల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బూర్గుల్‌లో..

నిజాంసాగర్: మండలంలోని బూర్గుల్ సాయిబాబ ఆలయంలో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.బూర్గుల్, మహమ్మద్‌నగర్, గున్కుల్, నర్వ, తున్కిపల్లి, కొమలంచ, అన్నా సాగర్, గాలీపూర్ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

■ భక్తులతో కిటకిటలాడిన సిద్దరామేశ్వరాలయం

భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు శ్రీసిద్ధరామేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు వేకువజామునుంచే స్వామి వారిని దర్శించుకున్నారు. భువనేశ్వరీ దేవికి ఒడి బియ్యంను సమర్పించుకున్నారు. హన్‌మాన్ మాలధారులు అల్లాడి రమేశ్, కొండూరి శ్రీనివాస్, బోందుగుల రవీందర్, గజవాడ శ్రీనివాస్, గజవాడ సాయిలు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.

■ శాకంబరి అలంకరణలో అమ్మవారు

కామారెడ్డి టౌన్: కామారెడ్డి వీక్లీ మార్కెట్‌లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. అలాగే ఊరడమ్మ, పెద్దమ్మ, పోచమ్మ అమ్మవార్లను కూరగాయలతో భక్తులు అలంకరించారు. అమ్మవారికి భక్తులు ఒడి బియ్యం సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.



శబరిమాత ఆలయంలో..

తాడ్వాయి: మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో పాదుకా పూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా భక్తుల మధ్య ధ్వజారోహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమంలో గోపూజ, మహాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. శబరి మాత ప్రతిమ, దివ్య సమాధి, పాదుకలను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు.

బోగ్ బండార్..



నస్రుల్లాబాద్: గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో గురు పౌర్ణమి సందర్భంగా బోగ్ బండార్ నిర్వహించారు. ఎంపీపీ పాల్త్య విఠల్ మాట్లాడుతూ ఎస్టీల ఆరాధ్య గురువు రామారావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పెర్క శ్రీనివాస్, ప్రతాప్ సింగ్, మాజీద్ ఖాన్, మల్లేష్,రాము, సాయిలు పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరిస్తాం



నిజాంసాగర్: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయంలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎంఈవో దేవిసింగ్, నోడల్ అధికారి అమర్‌సింగ్ తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారు పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి సమస్యలను గుర్తించారు. వారి వెంట వైస్ ఎంపీపీ మనోహర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్, ఎంపీడీవో నాగేశ్వర్ ఉన్నారు.